అడల్ట్స్ ఓన్లీ కథ

# ముద్దపప్పు

ఉదయ పదకొండు గంటల వేళ..సర్కారు వారి బస్సు 'కొమ్మనా పల్లి' ఊరు మొదట్లో కేవలం రెండు నిమిషాలాగి ముందుకు దూసుకు పోయింది. ఓ సూట్ కేసు, ఓ హాండ్ బాగుతో ఇద్దరు పాసింజర్లు దిగడానికి ఆ సమయం కొంచెం ఎక్కువే.

బస్ వదిలి వెళ్ళిన ధూళిమేఘం క్లియర్ అయ్యాక చూస్తే, రోడ్డుపక్కన ఓ పాన్ షాపు. ఒకటో రెండో టీ దుకాణాలు తప్ప మరేమీ కనపడలేదు.

అక్కడ దిగిన ప్రయాణీకులం నేనూ, అమ్మ మాత్రమే..అలవాటుగా టాక్సీకోసమో, కనీసం ఆటోకోసమో, అదీ లేదంటే రిక్షా అయినా కనపడుతుందని చూస్తే, అలాంటి ఆనవాళ్ళేమీ కానరాకపోవడంతో నాలో అసహనం మరింత పెరిగిపోయింది.

ఏదో అమ్మకి తోడుగా నాలుగైదు రోజుల కోసం అర్ధమనస్కంగా బయల్దేరానుగానీ, మొదటి అడుగులోనే చికాకు మొదలౌతుందనుకోలేదు.

పద్దెనిమిది గంటలు రైల్లో, మరో రెండు గంటలు డొక్కు బస్సులో ఒళ్ళు హూనం చేసుకుని ఏదో యింత వరకు చేరుకున్నాంగానీ, ముందున్న మునళ్ళ పండక్కి ముందస్తు హెచ్చరికలా వుందక్కడి వాతావరణం. పూర్తిగా మట్టిగొట్టుకుపోయి, గోతులమయంగా వుంది రోడ్డు. ఇరువైపులా ముళ్ళచెట్లు.

ఓ కిలోమీటరు లోనికి వెళ్తేగానీ అసలు గమ్యం రాదు.

"చదువుల పేరుతో, ఉద్యోగం పేరుతో పట్టుమని పది నిమిషాలన్నా గత నాలుగైదేళ్ళలో ఈ అమ్మతో నువ్వు మనస్ఫూర్తిగా గడిపింది లేదు. ఇక్కడున్న ఈ నాలుగురోజులన్నా కాస్త ప్రసన్నంగా వుండరా రాముడూ" అంటూ అమ్మ సూట్‌కేసు అందుకుని నడక ప్రారంభించింది.

నిజానికి ఈ పల్లెటూరికి రావడానికి నేను తలూపింది కూడా అమ్మతో ప్రశాంతంగా గడపొచ్చనే. ఇక్కడ అనువుగాలేని పరిస్థితులకి నిందించుకుని ప్రయోజనం లేదు.


"సూట్‌కేసు నేను పట్టుకుంటాలే..ఇలా ఇవ్వమ్మా" అంటూ తీసుకున్నాను. తక్కువ బరువున్న బ్యాగు నా దగ్గర తీసుకుని అమ్మ భుజాన తగిలించుకుంది.

అమ్మ చేయి పట్టుకుని, రోడ్డు మీది రాళ్ళు, రప్పల్ని ఒడుపుగా తప్పించుకుంటూ నడుస్తుంటే, నిజానికి ఎంతో హాయిగా అనిపిస్తోంది. చిన్ననాటి అమ్మ కాళ్ళమీద ఉయ్యాలలు, వీపుమీద గుర్రపుబళ్ళు, చేతులు తాటిస్తూ చెమ్మచెక్కలు, ఎన్నెన్నో గుర్తుకొస్తున్నాయి. ఎండా కాలం అయినా, ఆకాశం కాస్త మబ్బుపట్టి వుండడంతో ఎక్కడినుండో చల్లనిగాలి వీస్తోంది. రోడ్డునుండి మలుపు తిరగ్గానే పచ్చని పంటపొలాలు ఇరువైపులా తలలూపుతుండడంతో, దృశ్యం కాస్త ప్రసన్నంగా మారింది.

పదడుగులైనా వేశామో లేదో పరుగున వచ్చాడో వ్యక్తి.

"సత్యవతమ్మగారూ..ఇదేనామ్మా రాక?" అతడి పలకరింపులో ఎంతో ఆప్యాయత.

"నువ్వా నారాయణప్పుడూ..బాగున్నావా?" అమ్మ గొంతులో ఎక్కడలేని ఆనందం.



సి.వి.నరసింహదాసు

"అబ్బాయిగారటమ్మా..ఎప్పుడో నిక్కర్ల టైములో చూస్తిని. ఎంత మారిపోయారమ్మా.." నన్ను చూసి మురిసిపోతున్నాడాయన.

అవును. పదోతరగతి వరకు ఆ ఊరితో నాకు అనుబంధం వుండేది. అక్కడే పుట్టి పెరిగాను. ఏడేళ్ళయింది వదిలి పట్నం వెళ్ళిపోయి. చదువుల వ్యాపకంలో పడి ఊరితో అనుబంధం దాదాపు తెగిపోయింది. అమ్మ, నాన్న ఒకటిరెండుసార్లు వచ్చి వెళ్ళివుంటారంతే..

నిజానికి అమ్మ తాలూకు వాళ్ళంతా యిక్కడే వున్నారు. నాకైతే మావయ్యలు, అత్తయ్యలు, చిన్నాన్న పెదనాన్నలు, వాళ్ళ పిల్లలు. పేరుకే బంధుత్వాలు తప్ప అటాచ్‌మెంట్ పెరగలేదు.

ఇప్పుడైనా..పెద్దమామయ్య కొడుక్కి పెళ్ళంటే, మామయ్య అమ్మకి స్వయానా తోడబుట్టిన అన్నయ్య కాబట్టి, సమయానికి నాన్న కూడా ఢిల్లీలో కాన్ఫరెన్స్ వల్ల రాలేకపోతుండడంతో అమ్మ బలవంతం మీద బయల్దేరాల్సి వచ్చింది. నిజం చెప్పాలంటే సాఫ్ట్‌వేర్ ఉద్యోగంతో క్షణం తీరికలేని జీవితం నాది కూడా.

"ఆ లగేజి ఇవ్వండి బాబూ.." అంటూ నారాయణ బ్యాగులందుకుని, తన కూడా వున్న ఎడ్లబండిమీద వేశాడు.

"బండెక్కండయ్యా..ఊర్లో దింపేస్తా" ఎడ్లకి కళ్ళెం లూజు చేసి వెనక్కి వంచాడు మేము ఎక్కడానికి వీలుగా.

బండి కదిలింది ఎడ్లమెడలో మువ్వలు సవ్వడి చేస్తూ. నాకు నవ్వొస్తోంది. విమానాలు, ఏసీ కోచ్‌లలో తిరిగేవాణ్ణి. నా తలరాత ఈవాళ్టికి ఇలా రాసిపెట్టివుందన్నమాట.

అతడు ఊరు విశేషాలు చెబుతుంటే అమ్మ 'ఊ' కొడుతోంది. అప్పుడామె కళ్ళలో ఏదో వింత వెలుగు.

"అయ్ లవ్యూ అమ్మా" ఎందుకో నా కళ్ళూ మెరిశాయి. మనసు తేలికపడింది. ఆ గాలిలో స్వచ్ఛత తెలుస్తోంది.

ఊర్లోకి చేరుకుంటూనే మా చుట్టూ బిలబిలమంటూ మూగేశారు బంధుజనాలు.

"మన సీతారాముడే..గడకర్రలా ఎంత దర్జాగా తయారయ్యాడో..మా నాయనే..ఎన్నాళ్ళయిందిరా చూసి. నన్ను గుర్తుపట్టావ్రా... పార్వతవ్వని..అదిగో అక్కడ నిలబడిందే..నీ రత్నం పిన్ని..ఇదిగో ఇది నిర్మలత్త..వాడు శేఖరం మావయ్య. వీడు నీకు తమ్ముడి వరస. భాస్కరం గాడు. వాడు రాజేశం బావ. ఇదేమో మరదలు సిందూర..అది ఇది..వీడు..వాడు" అవ్వ లొడలొడా వాగుతూ ఊరి జనాలందర్నీ పరిచయం చేసేస్తోంది వీధిలోనే.

ఎప్పుడో జారిపోయిన బంధుత్వాలు..కొందరు తెలుసు..కొందర్ని గుర్తుతెచ్చుకోవలసి వస్తోంది. అంతా వింతగా, కొత్తగా వుంది. నేను గమనించిందొక్కటే. కల్మషం లేని వారి వ్యక్తిత్వాలు. మనోభావాలు.

"వాడేమీ సాయంత్రం వెళ్ళిపోవట్లేదు. నాలుగు రోజులుండే వెళ్తాడు. మొదటిరోజే బెదరగొట్టేయకండి. నువ్వు రారా అల్లుడూ.. స్నానం చేస్తే కాస్త ఎంగిలిపడుదువుగాని" అంటూ మావయ్య రక్షించి నన్ను లోనికి తీసుకుపోయాడు.

లిప్తపాటులో చూశానామెని. చిలకపచ్చ పట్టు లంగా, సిందూరం రంగు బుట్టల జాకెట్టు. మ్యాచింగ్ ఓణీ..చెవులకి జూకాలు, ముక్కుపుడక, మెడలో ఒంటిపేట గొలుసు.

ఓ మెరుపులా మెరిసి మాయమైపోయింది. నిజం చెప్పొద్దూ నా గుండె క్షణకాలం లయతప్పింది.

పల్లెటూర్లో అంత ప్రకాశమా?

గదిలో బట్టలు మార్చుకుంటూంటే ఎవరో గమనిస్తున్నట్టు అనుమానం. కిటికీ చాటుగా రెండు కళ్ళు నన్ను గమనిస్తున్నాయా? లుంగీ చుట్టేసుకుని ఒక్కసారి కిటికీ రెక్కలు తీసి చూశాను. రెండు కాదు..ఇరవై కళ్ళున్నాయి. అన్నీ అమ్మాయిలవే..నన్ను చూసి చప్పున పక్కకి తప్పుకున్నాయి. స్ప్లిట్ సెకండ్‌లో మెదలిన ఆ కళ్ళని గుర్తుపట్టగలిగాను. కాటుక పూసిన ఆల్చిప్పల్లాంటి ఆ కళ్ళు..ఆమెవే.

బాత్రూంలోకి వెళ్తూనే కెవ్ మన్నాను. మూడడుగులకి తగ్గని గోధుమవన్నె త్రాచు గది మూలగా కదుల్తోంది.

నా పై ప్రాణాలు పైనే పోయాయి. జీవితంలో ఏనాడూ అంత పెద్ద పాముని చూసివుండలేదు. ఇవే నాకు ఆఖరు క్షణాలా? నా కేకకి గాబోలు పాము గోడ ఖాళీలోంచి బైటకి జారుకుంటే, నేను తలుపు తీసుకుని అవతలకి గెంతాను గజగజా వణుకుతూ.

సరిగ్గా అప్పుడు వినబడ్డాయి..పకపకలు.

చిన్నా చితకా కలిపి ఓ పదిమందిదాకా అమ్మాయిలు. వారి మధ్యలో ఆ మెరుపుపిల్ల. ఆమె చేతిలో పాము.

అందరూ నవ్వుతున్నారు. ఆ పిల్ల మరీ మరీ నవ్వుతోంది. బహుశా ఈ గ్యాంగుకి లీడరేమో.



ఆ పాము ప్లాస్టిక్‌ది. ఎంత అవమానం? రోషంతో నా ముఖం ఎర్రబడింది.

"చూశారుగా..బావగారి ధైర్యసాహసాలు. పట్నంకుర్రాళ్ళు ఒళ్ళు పెంచడానికే తప్ప కలేజా చూపడానికి పనికిరారని తేలిపోయిందిగా. పదండిక. మన పందెం సంగతి తేల్చుకుందాం!" ఆమె నవ్వుతుంటే ముత్యాల పలువరుస ముచ్చటగా మెరుస్తోంది. లయబద్ధంగా కదులుతున్న పైట ఆ గుండెల ఎత్తుల్ని చెప్పకనే చెబుతోంది. పిరుదుల మీద జడగంటలు వయ్యారంగా వూగుతున్నాయి.

"చూసింది చాలూ..స్నానం చేయండిక బావగారూ" అంటూ ఆమె వెళ్ళిపోతుంటే నన్ను నేనే మరచిపోయాను. వాళ్లమీద కోపంకన్నా, ఆమె మీద ఆసక్తి పెరిగిపోతోంది.

ఎవరా అమ్మాయి?


ఎంత ధైర్యంగా నన్ను 'బావ గారూ' అంటోంది?

పల్లెటూరి వారివి మరీ మోటు సరసం అంటారు. కానీ ఆ పిల్లని చూస్తే మోటు అనే మాట వాడాలనిపించడం లేదు.

భలే దొరికింది. ఓ పజిల్‌లా..హనుమం

## సదా కోరిక

దాదాపు నాలుగేళ్లుగా సదా ఎదురుచూస్తున్న క్షణాలు దగ్గరికొచ్చాయి. ఎంతోకాలంగా బాలీవుడ్‌లో రాణించాలని తెగ ఆరాటపడుతున్న సదా నటిస్తున్న తొలి హిందీ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోందిప్పుడు. ఇటు దక్షిణాదిన జోరు తగ్గడంతో హిందీలోనైనా తన కెరీర్ దూసుకెళుతుందేమోనని ఆశపడుతోంది. ఈ సినిమాతో పాటు మరో మూడు సినిమాల్లో కూడా సదా నటిస్తోంది. వీటితో హిందీ తారగా తనదైన గుర్తింపు రావాలని సదా కోరిక. మరి ఆమె కోరిక ఎంతవరకూ నెరవేరుతుందో!





తుడి ముందు కుప్పిగంతులా..ఇకపై జాగ్రత్తగా వుండడం ఒక ఎత్తు. దెబ్బకుదెబ్బ తీయడం మరో ఎత్తు. బాగుంది. నాకూ కాలక్షేపం.

బాత్రూంలో దూరి చెంబుడు నీళ్ళు పైన పోసుకు న్నాను. మళ్ళీ కెవ్వు..నీళ్ళు చాలా వేడిగా వున్నాయి. చర్మంపై బొబ్బలు లేవలేదుగానీ. ఎర్రగా కందిపో యింది. చన్నీళ్ళు కలుపుకుని చూస్తే, కెవ్వు..కెవ్వు..సబ్బు లేదు.

అర్థమైపోయింది. ఇదంతా ఆ గ్యాంగు పనే. సబ్బు కోసం బైటపడి మళ్ళీ అభాసుపాలు కాదలచుకోలేదు. గూటిలో నలుగుపిండి కనిపించింది. శుభ్రంగా దాంతోనే స్నానం ముగించేశాను. మళ్ళీ కెవ్వు. కారణం అది. నలుగు పిండి కాదు శరీరం రంగు మారిపో యింది.

ఛీ...ఎంత ఫూలిష్‌గా గోతిలో పడ్డాను. తలుపుతీసి విసురుగా బైటకొచ్చానో లేదో..దేన్నో తన్నుకుని తూలిప డబోయి నిలదొక్కుకున్నాను.

"అక్కా బావగారు బకెట్ తన్నేశారే" అరిచాడో గడుగ్గాయి.



అక్క సీన్‌లో కొచ్చింది.

"మీ పట్నాల్లో ఏమో గానీ, మా పల్లెటూర్లో బకెట్ తన్నేస్తే అదృష్టం దరిద్రదేవతలా పట్టి వదల దట బావగారూ..మిమ్మల్ని భాగ్యలక్ష్మి తప్పక వరి స్తుంది"

ఈ అమ్మాయెవరో గానీ నేను బాగానే బుక్క యిపోయాను. ఇకపై కొంచెం తెలివిగా వుంటే సరి. మరి అనువుగాని చోట అధికులమనరాదు గదా!

పెళ్ళి రెండు రోజులే వుందేమో! ఇల్లంతా జనాలే. పట్నంలోలా మొక్కుబడిగా పెళ్ళి టైంకో, రిసెప్షన్ వేళకో వచ్చి గిఫ్టులు చదివించేసి, చిప్ప (ప్లేటు) చేత్తోప ట్టుకుని బఫే భోజనం చేసేసి వెళ్ళిపోవడంలా కాదు.

పిలుపులు, పిండివంటలు, తోరణాలు, మండ పాలు..అందరూ తలా ఓ చేయి వేసి, పెళ్ళికి నిజ మైన భాగస్వాములౌతు న్నారు వచ్చిన వారంతా. పరిహాసాలు, పలక రింపులు, అలకలు, ఆనందాలు పంచు కుంటూ హుషారుగా మార్చేస్తున్నారు వాతావ రణాన్ని.

కానీ నా పరిస్థితే అటూ ఇటూగా వుంది. నిజానికి నేను చాలా నెమ్మదస్తుడ్ని. రిజర్వ్‌డ్ టైపు అంటారు తెల్సిన వారంతా. చిన్నప్ప ట్నుండీ అంతే..నా లోకం నాదే..ఎవరి తోనూ పెద్దగా కలిసిందీ లేదు. కావాలని పరిచయం పెంచుకున్నదీ లేదు. ఇప్పుడు ఉద్యోగంలో కూడా స్థిరపడిపోయానేమో యిక నేను మారే అవసరం, అవకాశమే లేదు.

ఇక్కడ చూస్తే ఈ పిల్లెవరో కొరకరాని కొయ్యలా తయారైంది. వచ్చిన గంటలోనే ఝలక్ టుది పవర్ ఆఫ్ ఝలక్ ఇచ్చేసింది.

అమ్మాయి చూస్తే అప్సరస..పనులకి కొంటె కోణంగి.

అత్తయ్య, మావయ్య నేను భోం చేస్తుంటే ఎదురుగా కూర్చున్నారు. పీటమీద కూర్చుని, అరిటాకులో షడ్రోపే తమైన భోజనం చేస్తుంటే, ఆ తిండికోసమైనా అక్కడే వుండిపోవాలన్పించింది. నా చదువు, ఉద్యోగం విశే షాలు చెబుతూనే భోజనం ముగించాను.

"పెరట్లో మంచం వేయించాను. కాస్త నడుం వాల్చు. సాయంత్రం షికారుకి అలా పొలాల వైపు వెళ్ద రుగాని" చెప్పింది అత్తయ్య.

మంచానికి ఏ కోళ్ళు లాగేశారో, దుప్పటికి ఎక్కడ కన్నం పెట్టేశారోనని జాగ్రత్తలు పడుతూనే మెల్లగా నిద్ర లోకి జారుకున్నాను. బాగా అలసిపోయి వున్నానేమో చల్లగాలికి నిద్ర గాఢంగా పట్టేసింది.


కలలో కూడా ఆమె రూపమే. ఈసారి అపురూ పంగా..ఇద్దరమే ఏవేవో లోకాల్లో విహరిస్తున్నట్టు. ఆనందపారవశ్యాల్ని గ్రోలుతున్నట్టు.

ఆమె నా మదిలో చెరగని ముద్ర వేసింది.

అది కలయని తెలిసినా సంపూర్ణంగా ఆస్వాదిం

## పోలికే లేదు

జెనీలియా-తరుణ్ జంటగా కృష్ణవంశీ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'శశిరేఖా పరిణయం' జెనీలియా కెరీర్‌ని మరో మలుపు తిప్పుతుం దని ఆమె భావిస్తోంది. అయితే ఇది హిందీ చిత్రం 'జబ్ వుయ్ మెట్'కి కాపీ అనే వార్త ఈమధ్య ప్రచారంలోకి రావడంతో దానికి జెనీలియా స్పందించింది. 'అసలు ఆ సినిమాకీ శశిరేఖా పరిణయానికీ ఎలాంటి పోలికా లేదు. చాలా వెరయిటీ సినిమా ఇది' అని ఘంటాపథంగా చెబు తోంది జెనీలియా.




చాను. అంతగా నా యవ్వనవీణని మ్రోయించిన మోహనాంగి ఆమె.

"ముద్దపప్పూ"

ఎవరిదో పిలుపు...నన్నే పిలుస్తున్నారు. ఛీ..ఆ పిలుపు నాకు కాదు. కాదు నాకే. నేనే ఆ ముద్దపప్పుని.

గుర్తుకొచ్చేసింది..అంటే ఆ అల్లరి పిల్ల 'వల్లరి'?

నిజమా..తను 'వల్లరి' అంటే నమ్మలేకపోతున్నాను. గౌనులలో తిరిగే పిలక జుత్తుపిల్ల.

వయసు అమ్మాయిలకి యిన్నేసి అందాల్ని అంది స్తుందా? ఒకనాటి రాయిముక్క నేడు అజంతా శిల్పం. రవివర్మ చిత్రం...

ఆనాడూ అంతే.. నా నెమ్మదితనాన్ని చూసి తెగ ఆట పట్టించేది. నాకు వరసకు మరదలౌతుంది. కాక పోతే బాగా దూరపు చుట్టరికం. కన్పించినప్పుడల్లా 'ముద్దపప్పు' అని ఉడికించేది.

అమ్మ మరదలు పిల్లా!

నాకెందుకో..గేమ్ కొనసాగించాలనిపించింది. ఆమె ఎవరో గుర్తుపట్టనట్టే వుండాలనుకున్నాను.

వల్లరి చాలా చురుకైన పిల్ల. మావయ్యకి తనూ ఓ కూతురులాగానే ఎంతో చేదోడు వాదోడుగా హడావు డిగా వుంది. పెళ్ళి పనుల మీద అజమాయిషీ, వచ్చిన వారి బాగోగులూ బాగానే చూసుకుంటోంది.

ఆ సాయంత్రం పొలాలు తిప్పి చూపించింది. చిన్న ప్పుడు ఆడుకున్న ప్రదేశాలకి తీసుకెళ్ళింది. జాతరలో జీళ్ళు కొనుక్కునే, ఊరు చివర అమ్మవారి గుడికి తీసు కెళ్ళి దండం పెట్టించింది. దొంగతనంగా మామిడి కాయలు కోసుకువచ్చి, మాలికి దొరికిపోయి దెబ్బలు తినడం గుర్తుచేసింది. నేను మర్చిపోయిన బొంగరాలాట, గోలీకాయలు, గూటీ బిళ్ళా మళ్ళీ ఆడించింది.

నేను మళ్ళీ చిన్నపిల్లాడినైపోయాను. ఆమె ప్రతి అల్లరిలో ఒక్కొక్క కొత్త వల్లరిని చూశాను.

నాలోనూ అల్లరిరాముడు నిద్ర లేచాడు. ఆదమరచి నిదురపోతున్న వేళ ఆమె జడకి, నీళ్ళబిందెకి లంకె వేసేశాను. పెళ్ళి పనుల్లో వుండగా జాకెట్ వెనుకగా గులాల్ జల్లాను. బూజం బంతి భోజనాల వేళ పైటకొంగున బూరెలు మూటకట్టి మనసారా నవ్వుకున్నాను.

సరస సంభాషణలు, చిలిపి కవ్వింతలకి అంతే లేదు. నా జీవితంలో అత్యంత ఆనందకరమైనవి అక్క దున్న రోజులు. ఎలా గడచిపోయాయో తెలీనే లేదు.

ఇక బయలుదేరి వెళ్ళిపోవలసిన రోజు రానే వచ్చింది. ఆ ముందురోజు సాయంత్రం జామతోట దగ్గరికి మొదటిసారి ఒంటరిగా వచ్చింది వల్లరి. కేవలం నా కోసం. మా ఇద్దరి మనసులు బరువెక్కి వున్నాయి.

అప్పటికే నేనామె గురించి పూర్తిగా వివరాలు తెలుసుకున్నాను. మనసులో దృఢపడిన ఓ నిర్ణయం.

ఆమె కళ్ళలో నీటి పొరలు. ఏదో చెప్పాలని ఆరాటం. అల్లరి స్థానంలో ఆర్తి.

చేయిపట్టి నా దగ్గరిగా లాక్కున్నాను. ఇద్దరి ముఖాలు దగ్గరిగా వచ్చాయి. చూపులు పెనవేసుకున్నాయి. ఒకరి ఊపిరి ఒకరికి వెచ్చగా తగుల్తోంది. ఆమె పెదవులు వణుకుతున్నాయి.


"నాకు తెలిసిందిలే మరదలు పిల్లా. ఈ వల్లరి చేసిన అల్లరంతా నాకు దగ్గర కావడానికేనని. దానికి మా అమ్మ, మావయ్యల గ్రీన్ సిగ్నల్ వుందని. మొత్తానికి నా మనసు కొల్లగొట్టేశావ్. ఇక ఈ రాముడు నీ దాసుడు. నీ అందాలకి వన్నెలు దిద్దుతున్న ఈ ముక్కుపుడకమీ దొట్టు" ఆమె నుదుట చుంబించాను.

"ఆగండి బావగారూ..ఆ ముక్కుపుడక కూడా మీ చలువే. ఓ అట్లతద్దినాడు 'అట్లతద్దోయ్ ఆర ట్లోయ్..ముద్దపప్పోయ్ మూడట్లోయ్' అని పనిలో పనిగా అల్లరి చేసినప్పుడు, కోపంతో తమరు నా ముక్కు కొరికేసి పారిపోయారు గుర్తుందా. అది కాస్తా పుండయి, మచ్చపడితే, అది కనబడకుండా ముక్కు కుట్టించుకోవల్సి వచ్చింది. అయినా చోద్యం కాకపోతే, ముద్దపప్పంటే ముక్కు కొరికేస్తావా..ముద్దపప్పూ" ఆమె తూనీగలా పరిగెత్తింది.

"ఒసేవ్ మరదలుపిల్లా..ఈ ముద్దపప్పునే నువ్వు కట్టుకోబోయేది. నీ పైటంచులా నన్ను చుట్టుకోబో యేది. ఆ మూడుముళ్ళు పడనీ..అప్పుడు ఒక్క ముక్కు మాత్రమే కాదు.... ఏమనుకున్నావో.." నేనూ వెంటప డ్డాను.

అప్పుడే అటు వచ్చిన చంద్రుడు సిగ్గుపడ్డాడు.

☆



## సుస్మిత జాగ్రత్త

సుస్మితాసేన్ ఇటీవల తన 33వ పుట్టిన రోజు పండగను ఘనంగా జరుపుకుంది. ఈ వేడుకకి బాలీవుడ్‌లోని ప్రముఖులంతా హాజరై సుస్మితకి గ్రీటింగ్స్ తెలిపారు. అయితే ఇటీవల కొంతకాలంగా ఆమె చెట్టాపట్టా లేసుకుని షికార్లు చేస్తున్న ముదసర్ అజీజ్ మాత్రం ఈ ఫంక్షన్‌లో ఎక్కడా కనబడకపోవడం మీడియాని విస్తుపోయేలా చేసింది. తన కొత్త బాయ్ ఫ్రెండ్‌ని అప్పుడే 'పబ్లిక్' చేయకూడదనుకుందో ఏమో ముదసర్‌ని ఈ పార్టీకి పిలవలేదు అంటున్నారు ఆమె సన్నిహితులు.